తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం - 29- జూన్ 2026 | సంపుటి : 4 | సంచిక : 25 | పేజీలు - 8 | వెల : రూ 7 | www.telanganamuchatlu.in



# కాలువల్లో చెత్తే వరదలకు కారణం

- నాలాల నుంచి లారీల కొద్దీ వ్యర్థాల తొలగింపు
- హైడ్రా 24 గంటల ముమ్మర చర్యలు
- ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి




# నల్గొండ అభివృద్ధికి కొత్త దిశ

- మూసీ ప్రక్షాళన పూర్తి చేసి తీరుతాం
- వచ్చే ఎన్నికల నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తి చేస్తామని హామీ
- నల్గొండలో రూ.83 కోట్ల తాగునీటి పథకానికి శంకుస్థాపన
- ప్రజలకే ప్రాధాన్యం.. అభివృద్ధికే పెద్దపీట

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

2లో



## పల్స్ పోలియో కార్యక్రమానికి ఘన శ్రీకారం

- చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన మంత్రులు
- బోరబండ యూపీహెచ్‌సీలో జాతీయ పల్స్ పోలియో దినోత్సవం
- ప్రతి చిన్నారికి టీకా అందించాలని పిలుపు

2లో



# హైదరాబాద్ భూముల్ని ఉద్యమకారులకు ఇవ్వాలి




### మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,జూన్28(తెలంగాణ ముచ్చట్లు):

హైదరాబాదులో వేల ఎకరాలు కబ్జాకు గురవుతున్న సందర్భంలో ఆ భూమిని తెలంగాణ ఉద్యమకారులకు పంచాలని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికి రావలసిన ఫలాలను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి త్వరలో కలిసి ఉద్యమకారుల డిమాండ్లను వివరిస్తానని అన్నారు.

గద్దర్ నీ అవమానించారంటే తెలంగాణ రాష్ట్ర మొత్తాన్ని అవమానించినట్లే డాక్టర్ పిడమర్తి రవి

తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక గద్దర్ ని అవమానించారంటే రాష్ట్ర మొత్తాన్ని అవమానించినట్లేనని తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో ఉద్యమకారుల ఆత్మగౌరవ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు.

## వికారాబాద్ భూములపై కేటీఆర్ ఆరోపణలు



- కాంగ్రెస్ పాలనలో భూ దందా పెరిగిందని విమర్శ
- రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీశారని ఆరోపణ
- బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగం

వికారాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికారాబాద్ జిల్లాలో భూ వ్యవహారాలు వివాదాస్పదంగా మారాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నాడు బీఆర్ఎస్ పాలనలో వికారాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందితే, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని విమర్శించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ కార్యకర్తల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

## తెలంగాణలో కమలం వికసిస్తుంది: ఈటల

- బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం
- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై మల్కాజిగిరి ఎంపీ విమర్శలు
- వచ్చే ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యమని స్పష్టం

హైదరాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణలో ప్రతి బూత్‌లో కమలం వికసించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్‌తో పాటు పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## కాలువల్లో చెత్తే

# వరదలకు కారణం

**హైదరాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):** నగరంలో వర్షాకాలం నేపథ్యంలో వరదల నివారణకు హైడ్రా చేపట్టిన ప్రత్యేక చర్యల్లో మురుగు, వరద కాలువల నుంచి భారీ మొత్తంలో చెత్త బయటపడుతోంది. కాలువల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, కేబుల్ వైర్లు, గృహోపకరణాలు, పూడికను తొలగిస్తూ వర్షపు నీరు సాఫీగా ప్రవహించేలా హైడ్రా అధికారులు యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహిస్తున్నారు. ప్రజలు నిర్లక్ష్యంగా కాలువల్లో వేస్తున్న చెత్తే వరదలకు ప్రధాన కారణమవుతోందని అధికారులు హెచ్చరిస్తున్నారు. హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్), మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు ఇరవై నాలుగు గంటలూ పనిచేస్తూ జీహెచ్ఎంసీ, ఇతర మున్సిపల్ సంస్థలు, నీటిపారుదల శాఖ, పోలీసు శాఖలతో కలిసి కాలువలను శుభ్రం చేస్తున్నాయి. ప్రతి వర్షం తర్వాత పెద్దఎత్తున చెత్త కాలువల్లోకి చేరి నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటోందని, దీంతో కాలనీలు, రహదారులు నీటమునిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అధికారులు తెలిపారు.

మెహిదీపట్నం, మల్లేపల్లి, విజయనగర్ కాలనీ మీదుగా మూసీలో కలిసే ఆఘాపురా నాలాలో పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. స్థానికుల ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న హైడ్రా బృందాలు ఆరు రోజులుగా నిరంతరంగా పనులు నిర్వహించి ఇప్పటికే 13 టిప్పర్ల చెత్తను తొలగించాయి. పరుపులు, దిండ్లు, సోఫాలు, కుర్చీలు, ప్లాస్టిక్ వ్యర్థాలు భారీగా బయటపడగా, మరో రెండు రోజుల్లో మొత్తం కాలువను పూర్తిగా శుభ్రం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. మియాపూర్-పటాన్‌చెరు మార్గంలోని బాక్స్ డ్రైన్‌లో కేబుల్ వైర్లు భారీగా పేరుకుపోవడంతో వర్షపు నీరు ముందుకు కదలలేని పరిస్థితి ఏర్పడింది. జేసీబీల సాయంతో కాలువను శుభ్రం చేయగా పెద్ద మొత్తంలో కేబుల్ వైర్లు, ఇతర చెత్త బయటపడింది. అలాగే చందానగర్-లింగంపల్లి ఆర్‌యూబీ వద్ద రెండు ట్రక్కుల ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించారు. జూబ్లీహిల్స్ నుంచి వచ్చే వరద నీటితో ప్రతి ఏడాది కృష్ణానగర్ ముంపునకు గురవుతున్న నేపథ్యంలో అక్కడి బాక్స్ డ్రైన్‌పై ఉన్న స్లాబులను తొలగించి జీహెచ్ఎంసీ సహకారంతో హైడ్రా భారీ స్థాయిలో పూడిక తొలగింపు చేపట్టింది. పది అడుగుల లోతున్న కాలువలో ఏడు అడుగుల మేర చెత్త పేరుకుపోవడంతో నీటి ప్రవాహం పూర్తిగా దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారు. కాలువల్లో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, గృహోపకరణాలు వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని హైడ్రా అధికారులు విజ్ఞప్తి చేశారు. నగరాన్ని వరదల నుంచి రక్షించాలంటే ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. మాన్సూన్ కాలమంతా కాలువల శుభ్రతపై ప్రత్యేక దృష్టి కొనసాగిస్తామని హైడ్రా వెల్లడించింది.

# నల్గొండ అభివృద్ధికి నల్గొండ అభివృద్ధికి కొత్త దిశ

**నల్గొండ, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):** ఎలాంటి ఆటంకాలు ఎదురైనా మూసీ నది ప్రక్షాళనను పూర్తి చేసి తీరుతానని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నల్గొండ జిల్లా కనగల్ మార్కెట్ యార్డులో హ్యామ్ రోడ్ల నిర్మాణానికి పైలాన్ ఆవిష్కరించిన అనంతరం నల్గొండ పట్టణంలో తెలంగాణ పట్టణ ఆర్థిక, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ.83 కోట్లతో చేపట్టనున్న తాగునీటి పథకానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మూసీ నది ప్రక్షాళన తన కల అని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ఆ పనిని పూర్తి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపేలా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మూసీ కాలుష్యం కారణంగా ఇబ్రహీంపట్నం, భువనగిరి, మునుగోడు, నల్గొండ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన ద్వారా ఆ ప్రాంత ప్రజలకు శాశ్వత ఉపశమనం కల్పిస్తామని, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

వచ్చే ఎన్నికల నాటికి శ్రీశైలం ఎడమ కాలువ (ఎస్ఎల్‌బీసీ) ప్రాజెక్టును నూటికి నూరు శాతం పూర్తి చేసి కృష్ణా జలాలను నల్గొండ నేలకు తీసుకొస్తామని సీఎం హామీ ఇచ్చారు. డిండి ప్రాజెక్టు



పూర్తి చేయడానికీ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో సాగునీటి వసతులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి అవసరమైన ప్రతి ప్రాజెక్టును వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. నల్గొండ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ప్రజలు కోరిన ప్రతి పనిని పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని చెప్పారు. గత 30 నెలల ప్రజా ప్రభుత్వ పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. లక్షలాది కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు రాష్ట్రంలోని 3.28 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.5 లక్షల ఆర్థిక సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం రూ.1.56 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేసి, రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

ఉద్యోగాలు, విద్యా రంగంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలను కూడా సీఎం ప్రస్తావించారు. 30 నెలల్లో 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉపాధి కల్పించామని, ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు కులగణన నిర్వహించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం, సాయంత్రం అల్పాహారం అందిస్తున్నామని, నైపుణ్యాభివృద్ధికి స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం నీలగిరి జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులకు ముఖ్యమంత్రి చెక్కులు పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.



## హైదరాబాద్ భూముల్ని ఉద్యమకారులకు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ఉద్యమకారులను ఏరోజు గౌరవించని కెసిఆర్ మరియు వారి కుటుంబ సభ్యులు తెలంగాణ రాష్ట్రంపై కపట ప్రేమ చూపిస్తున్నారని డాక్టరు రవి అన్నారు. కేసీఆర్ ను తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం మరియు వారి అభ్యున్నతి కోసం ఏ రోజు మాట్లాడలేదని అలాంటి వ్యక్తి తెలంగాణ ప్రాంత అస్తిత్వం గురించి మాట్లాడవద్దని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం,గుర్తింపు కార్డు, పింఛన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. చివరి ఉద్యమ కారుని గుర్తించే వరకు మా కమిటీ చేస్తుంది ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రతి ఒక్క ఉద్యమకారునికి, ఉద్యమకారులకు రావలసిన ఫలాలు అన్ని అందే విధంగా తమ కమిటీ కచ్చితంగా పనిచేస్తుందని అందరికీ సముచిత న్యాయం చేస్తామని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు.



తెలంగాణ ఉద్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలు అందజేయడానికి సిద్ధంగా ఉన్నారని తెలంగాణ గుర్తింపు కమిటీ సభ్యులు మోతే శోభన్ రెడ్డి అన్నారు

ఈ కార్యక్రమంలో ఎండల ప్రదీప్, శ్రీనాథ్, ఎండి. రహీం, బోరెల్లి సురేష్,నక్క మహేష్ ,సి.కృష్ణ, రాములు నేత, కురుపాటి సుదర్శన్, బొర్రా సురేష్, సుందర్, కృష్ణ,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమానికి ఘన శ్రీకారం

**హైదరాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

జాతీయ పల్స్ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పాల్గొని ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.



ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ పోలియో రహిత తెలంగాణ లక్ష్య సాధనలో ప్రతి తల్లిదండ్రి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం అత్యంత కీలకమని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణలో టీకాల పాత్ర ఎంతో ముఖ్యమని, ప్రతి చిన్నారి ఆరోగ్యవంతమైన భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డా. సంగీత సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డా. రవీంద్రకుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. పుట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వికారాబాద్ భూములపై కేటీఆర్ ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులపై కూడా కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి సోదరులు తిరుపతి రెడ్డి, కొండల్ రెడ్డి, కృష్ణా రెడ్డి వికారాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున భూములు కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. నాలుగు దిక్కులా తిరుగుతూ భూములను స్వాధీనం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారాలపై ప్రభుత్వం ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో రియల్ ఎస్టేట్ రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా దెబ్బతీసిందని కేటీఆర్ విమర్శించారు. పెట్టుబడిదారుల్లో విశ్వాసం తగ్గిపోయిందని, భూముల కొనుగోలు, విక్రయాలపై అనిశ్చితి నెలకొన్నదని అన్నారు. అభివృద్ధి పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక, రియల్ ఎస్టేట్ రంగాలకు ప్రోత్సాహం లభించిందని కేటీఆర్ పేర్కొన్నారు. పెట్టుబడులు ఆకర్షించేందుకు పారదర్శక



విధానాలు అమలు చేశామని, దాని ఫలితంగానే రాష్ట్ర ఆర్థికాభివృద్ధి వేగంగా జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు.

ప్రభుత్వ వైఖరిపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, భవిష్యత్తులో బీఆర్ఎస్ మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పార్టీ తరఫున నిరంతరం పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. ప్రభుత్వం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన ఉద్యమాలపై చర్చించారు.

# తెలంగాణలో కమలం వికసిస్తుంది: ఈటల


(మొదటి పేజీ తరువాయి)

పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ బలం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. గతంలో గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో పార్టీ 48 స్థానాలు గెలుచుకుని బలమైన ప్రత్యామ్నాయంగా నిలిచిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని ఐదు లోక్‌సభ స్థానాల్లో నాలుగు స్థానాలను బీజేపీ గెలుచుకుందని, రాబోయే ఎన్నికల్లో కూడా అదే విజయాన్ని పునరావృతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆ మార్పుకు బీజేపీయే ప్రత్యామ్నాయమని అన్నారు.

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్, ఎంఐఎం చేస్తున్న విమర్శలను ఈటల రాజేందర్ ఖండించారు. దొంగ ఓట్లను తొలగించి ఎన్నికల వ్యవస్థను పారదర్శకంగా మార్చడమే ఈ ప్రక్రియ లక్ష్యమని తెలిపారు. బీఎల్‌వోలుగా పనిచేస్తున్నవారు ప్రభుత్వ అధికారులేనని, అలాంటప్పుడు బీజేపీ ఓట్లను తొలగిస్తోందని ఆరోపించడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని అన్నారు. గతంలో దొంగ ఓట్లతో ఎన్నికల్లో లబ్ధి పొందిన వారికే ఇప్పుడు భయం పట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై కూడా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని ఆరోపించారు. ప్రజలకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పాలనను ప్రజలు చూశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కూడా అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. అందుకే రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారని చెప్పారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో పారదర్శక పాలన, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఈటల రాజేందర్ తెలిపారు. ప్రతి పౌరుడికి ఓటు హక్కు సక్రమంగా వినియోగించే అవకాశం కల్పించడమే బీజేపీ లక్ష్యమని అన్నారు. బెంగాల్‌లో ప్రజలు అవినీతి, అహంకార పాలనకు గుణపాఠం చెప్పినట్లే తెలంగాణలో కూడా ప్రజలు తగిన తీర్పు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణపై కాషాయ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయ సంకల్ప సమ్మేళనంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, బీజేపీ జాతీయ కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర ఇన్‌ఛార్జ్ అభయ్ పాటిల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, ఎంపీలు డి.కె. అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్కా కొమరయ్య, రాష్ట్ర, జాతీయ పదాధికారులు, సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి బూత్‌ను బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని పార్టీ శ్రేణులకు నాయకత్వం దిశానిర్దేశం చేసింది.



# పీవీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

- మాజీ ప్రధానికి సీఎం రేవంత్ పుష్పాంజలి
- మంత్రులతో కలిసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి
- పీవీ సేవలను స్మరించిన నేతలు

హైదరాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):

మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.

ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా పీవీ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన రాజకీయ, పరిపాలనా సేవలను గుర్తు చేసుకున్నారు. దేశ ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దార్శనిక నాయకుడిగా, సమర్థవంతమైన పరిపాలకుడిగా పీవీ నరసింహారావు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని నేతలు పేర్కొన్నారు. ఆయన దూరదృష్టి, నాయకత్వం దేశాభివృద్ధికి కొత్త దిశను చూపిందన్నారు. తెలంగాణ గడ్డపై జన్మించి దేశ ప్రధానిగా అత్యున్నత స్థాయికి ఎదిగిన పీవీ నరసింహారావు ప్రతి తెలుగు వ్యక్తికి గర్వకారణమని తెలిపారు. ఆయన సాహిత్య, రాజకీయ, పరిపాలనా రంగాల్లో చేసిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పీవీ నరసింహారావుకు ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# పీవీకి ఘన నివాళులు

- 105వ జయంతి సందర్భంగా జ్ఞానభూమిలో నివాళి
- పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు, మంత్రులు
- పీవీ సేవలను స్మరించిన నేతలు

హైదరాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):

మాజీ ప్రధాని, భారతరత్న పాములపర్తి వెంకట నరసింహారావు 105వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని పీవీ జ్ఞానభూమి వద్ద పలువురు కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. భారత ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దార్శనిక నాయకుడిగా, పరిపాలనలో విశిష్ట ముద్ర వేసిన మహానేతగా పీవీని కొనియాడారు.

కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. పీవీ జ్ఞానభూమి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ పీవీ నరసింహారావు దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో కీలక పాత్ర పోషించారని, విదేశాంగం, విద్య, పరిపాలన రంగాల్లో ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బహుభాషా కోవిదుడిగా, దూరదృష్టి కలిగిన నాయకుడిగా ఆయనను గుర్తు చేసుకున్నారు.

దేశ అభివృద్ధికి పీవీ నరసింహారావు చేసిన సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నేతలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి అనుగ్రహంతో సమృద్ధిగా వర్షాలు కురవాలి

- నంగునూరులో భక్తాంజనేయ స్వామి పునఃప్రతిష్ఠలో హరీశ్ రావు
- ప్రజల సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు
- స్వామి ఆశీస్సులతో ప్రాంతాభివృద్ధికి ఆకాంక్ష

సిద్దిపేట, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):

సిద్దిపేట జిల్లా నంగునూర్ మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు.

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఈ ఏడాది కరవు పరిస్థితులపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఆంజనేయ స్వామి అనుగ్రహంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. రైతులకు పుష్కలంగా పంటలు పండాలని, గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలంగా మారాలని కోరుకున్నారు. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన భక్తాంజనేయ స్వామి దేవాలయంలో పునఃప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు.

స్వామివారి ఆశీస్సులతో నంగునూర్ మండలం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన పునఃప్రతిష్ఠ కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగింది.





# రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

- మత్కెపల్లిలో క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల తనిఖీ
- రైతులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం
- వర్షా ల నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లకు సూచనలు

ఖమ్మం, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం మత్కెపల్లి క్రాస్‌రోడ్-జగన్నాథపురం గ్రామంలో ఈ నెల 29న నిర్వహించనున్న రైతు మేళా, 30న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే రైతు ఆశీర్వాద సభ ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

వ్యవసాయ, సహకార శాఖ ప్రభుత్వ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ బి. గోపి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సభా ప్రాంగణం, ప్రధాన వేదిక, రైతులు కూర్చునే ప్రాంతాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్, భద్రతా ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో సభకు హాజరయ్యే రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వర్షం వచ్చినా కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు.

సభా ప్రాంగణంలో నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పార్కింగ్, వాహనాల రాకపోకలు, రైతుల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో రైతులు సభకు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రతి ఏర్పాటును అత్యంత సమర్థవంతంగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. కార్యక్రమం విజయవంతానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక

# డీఎస్ఓ బదిలీతో సరిపోదు.. జైలుకు పంపాల్సిందే

- బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్



**వనపర్తి,జూన్28(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లాలో కోట్ల రూపాయల విలువైన ధాన్యం మాయానికి ప్రధాన కారకుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న డీఎస్ఓ కాశీ విశ్వనాథ్‌ను కేవలం బదిలీ చేయడం సరిపోదని, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటూ జైలుకు పంపాలని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ మేరకు పేర్కొన్నారు.జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ప్రశాంతంగా కొనసాగుతున్న వ్యవస్థకు డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ వచ్చిన తర్వాతే అవినీతి మరకలు అంటుకున్నాయని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లు, కేటాయింపులు తదితర అంశాల్లో భారీ అవినీతి, అక్రమాలకు పాల్పడి వందల కోట్ల ప్రజాధనాన్ని అక్రమార్కులకు అప్పగించడంతో పాటు కోట్ల రూపాయలు దోచుకున్నారని విమర్శించారు.డీఎస్ఓ అవినీతి అక్రమాలపై బీసీ పొలిటికల్ జేఏసీ రాజీలేని పోరాటం సాగించిందని, ఆ ఒత్తిడితోనే అధికారులు ఆయనను కమిషనరేట్‌కు అటాచ్ చేశారని పేర్కొన్నారు.అయితే ఇది కేవలం కంటి తుడుపు చర్య మాత్రమేనని, బదిలీతో చేతులు దులుపుకోవడం సమంజసం కాదన్నారు.కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డ అధికారిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో తమ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.జిల్లాలో ఏ అధికారి అవినీతికి పాల్పడినా బీసీ పొలిటికల్ జేఏసీ సహించబోదని, ప్రజలకు సేవ చేయాల్సిన ప్రజాప్రతినిధులు సైతం అవినీతి, అక్రమాలకు పాల్పడితే వారిపైనా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.డీఎస్ఓ బదిలీతో తమపై మరింత బాధ్యత పెరిగిందని, అవినీతికి వ్యతిరేకంగా సాగుతున్న పోరాటానికి అండగా నిలిచిన జిల్లా ప్రజలకు డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కొనిజర్ల 108 సేవలపై ఉన్నతాధికారుల తనిఖీ

- అంబులెన్స్‌లోని పరికరాల పనితీరుపై ఆరా.
- ఈఎంటీ, పైలెట్ సేవలకు ప్రశంసలు.

**సత్తుపల్లి, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ ఆరోగ్యశాఖ-కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి హైదరాబాద్ నుంచి వచ్చిన బ్రహ్మానందరావు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం ఆదివారం ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించింది. ఈ సందర్భంగా కొనిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 108 అత్యవసర అంబులెన్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసింది. అంబులెన్స్‌లో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాల పనితీరు, వాటి నిర్వహణ, సిబ్బంది విధి నిర్వహణ, అత్యవసర సేవల అందజేత తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందేలా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. తనిఖీ సందర్భంగా జిల్లా వైద్యశాఖ అధికారులు, 108 ప్రోగ్రాం మేనేజర్ షేక్ నజీరుద్దీన్ పాల్గొన్నారు. విధుల్లో ఉన్న ఈఎంటీ కొమ్ము వెంకటేష్, అంబులెన్స్ పైలెట్ బోరిమల రామారావు విధి నిర్వహణను బ్రహ్మానందరావు అభినందించారు. అంబులెన్స్‌లోని పరికరాల నిర్వహణ, సేవల ప్రమాణాలపై బృందం సంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం.



# ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

- వెల్టూర్ సర్పంచ్ అశోక్

**పెద్దమందడి,జూన్28 (తెలంగాణ ముచ్చట్లు):**

జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ అశోక్ చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అశోక్ మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని అన్నారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణలో తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి ప్రతి విడత పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా ప్రజలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# రూ.13,060 కోట్లతో రాష్ట్ర రహదారుల విస్తరణకు శ్రీకారం

- హెచ్ఏఎం విధానంలో 6,092 కి.మీ. రహదారుల అభివృద్ధి
- నల్గొండలో పైలాన్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- 34 ప్యాకేజీల్లో 441 రహదారుల విస్తరణ

**నల్గొండ, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణలో రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం) విధానంలో చేపట్టనున్న రహదారుల నిర్మాణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లా కనగల్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పైలాన్ ఆవిష్కరించి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో రూ.13,060 కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్రవ్యాప్తంగా 34 ప్యాకేజీలుగా మొత్తం 6,092 కిలోమీటర్ల పొడవున 441 రహదారులను విస్తరించి, అభివృద్ధి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాజెక్టుతో రాష్ట్రంలో రహదారి అనుసంధానం మరింత బలోపేతం కానుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మెరుగైన రహదారులు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, పారిశ్రామిక పురోగతికి, ప్రజల రాకపోకలకు కీలకమని అన్నారు. అన్ని ప్రాంతాలకు నాణ్యమైన రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
పైలాన్ ఆవిష్కరణ అనంతరం ముఖ్యమంత్రి స్థానిక ప్రజలను పలకరిస్తూ వారితో కరచాలనం చేశారు. అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొంటూ ప్రభుత్వ సంకల్పాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ రహదారి విస్తరణ పనులు రాష్ట్ర రవాణా వ్యవస్థను మరింత ఆధునికంగా తీర్చిదిద్దనున్నాయని అధికారులు తెలిపారు.






# ఉచిత పోలీస్ శిక్షణకు ప్రవేశ పరీక్షలు విజయవంతం

**వనపర్తి,జూన్28(తెలంగాణ ముచ్చట్లు):**

నిరుద్యోగ యువతకు ఉచిత పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ నియామక శిక్షణ అందించేందుకు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్, శ్రీధర్స్ కాలేజ్ ఫర్ కాంపిటీషన్ ఎగ్జామ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ఆదివారం విజయవంతంగా జరిగాయి. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పి. మధుకర్ స్వామి, డీసీపీ సారథ్యంలో పరీక్షలను నిర్వహించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 47 పరీక్షా కేంద్రాల్లో, ఉమ్మడి పాలమూరు జిల్లాలో నాలుగు కేంద్రాల్లో ప్రవేశ పరీక్షలు నిర్వహించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి సుమారు 242 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి వారికి నాలుగు నెలల పాటు పూర్తిగా ఉచితంగా పోలీస్ నియామక శిక్షణ అందించనున్నట్లు పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర కోఆర్డినేటర్ గద్దె భాస్కర్, సాహితి కళావేదిక అధ్యక్షుడు శంకర్ గౌడ్, సత్తార్, శివలింగం, రమేష్, ఉప్పరి తిరుమలేష్, కంద్రెని వెంకటేష్, బి. రాము తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గద్దె భాస్కర్ మాట్లాడుతూ, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో శ్రీధర్స్ కాలేజ్ ఫర్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్ ప్రతినిధులు, విద్యావేత్తలు, స్వచ్ఛంద కార్యకర్తలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చలో కొడంగల్‌కు కదిలిన ఉద్యమ శక్తి..

**జమ్మికుంట టౌన్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన చలో కొడంగల్ కార్ ర్యాలీకి కరీంనగర్ జిల్లా నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా నలుమూలల నుంచి సుమారు 20 కార్లలో భారీ సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు కొడంగల్‌కు తరలివెళ్లి కృతజ్ఞత సభలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కడ సంజీవరెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్వాగతించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కేకే కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఉద్యమకారులకు సంబంధించిన నాలుగు కీలక అంశాలపై ప్రభుత్వం జీవో జారీ చేయడం సానుకూల పరిణామమని, అయితే కమిటీ ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా తన నివేదికను సమర్పించి, ప్రభుత్వం వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



తెలంగాణ ఉద్యమకారుల పట్ల ప్రభుత్వం చూపుతున్న సానుకూల వైఖరికి కృతజ్ఞతగా కొడంగల్‌లో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉద్యమకారుల హక్కుల సాధనలో ప్రభుత్వం మరిన్ని నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మూడేళ్ల కుమారస్వామి, కాన్స్టిట్యూయెన్సీ ఇన్‌చార్జ్ ఆరే రమేష్ రెడ్డి, జమ్మికుంట టౌన్ అధ్యక్షుడు మద్దూరు శంకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నర భూమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పాతకాల ఓదెలు, ఎజ్జ తిరుపతి, పోశాల వెంకన్నతో పాటు పలువురు ముఖ్య నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు నమోదు ప్రక్రియలో పాల్గొన్న బూత్ లెవల్ ఏజెంట్లు

**పెద్దమందడి,జూన్28(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రంలోని 89వ పోలింగ్ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ, కొత్త ఓటర్ల నమోదు, ఓటరు వివరాల మార్పులు, చిరునామా సవరణలు, తొలగింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఓటర్లందరికీ మెరుగైన సేవలు అందేలా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బూత్ లెవల్ ఏజెంట్లు జంగం రమేష్, సూర శ్రీనివాసులు, సింగిరెడ్డి కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.





# పోలియో నిర్మూలనకు అందరూ సహకరించాలి

- సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్

**పెద్దమందడి,జూన్28(తెలంగాణ ముచ్చట్లు):**

పోలియో నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పెద్దమందడి మండలం మనిగిల్ల గ్రామ సర్పంచ్ పలుస శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం గ్రామంలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పోలియో చుక్కలు వేయించుకున్న చిన్నారులకు కూడా ఈసారి తప్పనిసరిగా చుక్కలు వేయించాలని సూచించారు. ప్రతి డోస్ చిన్నారులకు మరింత రోగనిరోధక శక్తిని అందిస్తుందని, తల్లిదండ్రులందరూ బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుంచరామోని రాములు, పోతుల రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, గారేమోని బాలరాజు, కొములయ్య, శ్రీకాంత్ రెడ్డి, ప్రేమ్ కుమార్, శేషయ్య యాదవ్, ముప్పూరి బుచ్చయ్య, ఉప్పరి రాఘవేంద్ర, కావాలి శివకుమార్, కావాలి ఉషయ్య, బంధి తదితరులతో పాటు వైద్య, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు ఆశీర్వాద సభ కాదు..
# రైతులకు క్షమాపణ సభ పెట్టాలి

■ **బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ డిమాండ్**

**ఖమ్మం బ్యూరో , జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు )**



మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం నామారంమత్కేపల్లి రెవెన్యూ పరిధిలో ఈ నెల 30న నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, రైతులకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.

**మూడు సార్లు రైతు భరోసా ఎగ్గొట్టారు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సార్లు రైతు భరోసా పేరుతో సభలు నిర్వహించి రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి రైతుకు సంపూర్ణంగా రైతు భరోసా అందిందని చెప్పే ధైర్యం సీఎం గానీ, మంత్రులకు గానీ లేదన్నారు. ఒక గ్రామంలో అయినా ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో రైతు భరోసా అందిందని ఎవరైనా నిరూపిస్తే వారిని అభినందిస్తామని సవాల్ విసిరారు.

**వరంగల్ రైతు డిక్లరేషన్ అమలెక్కడ?***

రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్‌లోని హామీల్లో ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, కౌలు రైతులకు సాయం, రూ.2 లక్షల రుణమాఫీ వంటి హామీలు ఇప్పటికీ నెరవేరలేదన్నారు.

**50 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు**

పంట కొనుగోలు చేసిన తర్వాత 50 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని ఆరోపించారు. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు చేశామని ప్రభుత్వం చెప్పడం అవాస్తవమని, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి గింజను కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో డబ్బులు జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**రైతులు ఎందుకు ఆశీర్వదించాలి?**

రైతు భరోసా, రైతు బీమా, పంట కొనుగోలు బకాయిలు, కౌలు రైతుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించని ప్రభుత్వాన్ని రైతులు ఎందుకు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. రైతు ఆశీర్వాద సభ పేరుతో సభ పెట్టడం కంటే రైతులకు క్షమాపణ సభ నిర్వహించడం సమంజసమని వ్యాఖ్యానించారు.

**కేసీఆర్ పాలనలో రైతులకు భరోసా**

కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రతి సీజన్ ప్రారంభానికి ముందే రైతు బంధు అందేదని, రైతు బీమా 15 రోజుల్లో బాధిత కుటుంబాల ఖాతాల్లో జమ అయ్యేదని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేదన్నారు. ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

**ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు***

ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై రాజద్రోహం కేసు నమోదు చేయడం, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు కల్పించిన భద్రతను తగ్గించడం ప్రజాస్వామ్య విరుద్ధమని పేర్కొన్నారు.

**ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ భద్రత పునరుద్ధరించాలి**

నక్సలైట్ ప్రాంతాల్లో సేవలందించిన మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు గతంలో ఉన్న భద్రతను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కులు, నాయకుల హక్కులను హరించే చర్యలు సరికావని హెచ్చరించారు.

**రైతు బకాయిలన్నీ వెంటనే చెల్లించాలి**

ఈ నెల 30న జరిగే సభకు ముందే రైతుల పంట కొనుగోలు బకాయిలు, రైతు భరోసా, రైతు బీమా పెండింగ్ మొత్తాలను విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే రైతు ఆశీర్వాద సభ నిర్వహించే నైతిక హక్కు ఉంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి సభ్యులు జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ మంకెన రమేష్ పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ గడ్డం శ్రీను అప్పారావు షబ్బీర్ లాయర్ బాబు జావేద్ కోలేటి రాధా టీ కొండలరావు ఎక్స్ సర్పంచ్ సామినేని అప్పారావు ఎక్స్ సర్పంచ్ ఆలస్యం నాగయ్య తిరుమలాపురం బిఆర్ఎస్ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు

**షేక్ మీరా సాహెబ్**

కోపూరి నవీన్ దర్శ బాలకృష్ణ నాదెండ్ల వెంకటేష్ నరేష్ సురేష్ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పీర్ల పండుగకు వెళ్లి శవంగా మారిన మొగిలి..

◆ **అంకుశాపూర్‌లో దారుణ హత్య**

**జమ్మికుంట రూరల్ జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం అంకుశాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పీర్ల పండుగకు వెళ్లి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని దుండగుల చేతిలో దారుణ హత్యకు గురైన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పాత కక్షల నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.



పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంకుశాపూర్ గ్రామానికి చెందిన పైతరి శారద ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె భర్త పైతరి మొగిలి (తండ్రి: సాయిలు) ఈ నెల 27వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటలకు మడిపల్లి గ్రామంలో జరుగుతున్న పీర్ల పండుగకు తన సైకిల్‌పై వెళ్లాడు. అనంతరం రాత్రి 11 నుంచి 12 గంటల మధ్య ఇంటికి బయలుదేరి వస్తుండగా, మడిపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు బలమైన ఆయుధంతో అతనిపై దాడి చేశారు.

దుండగులు మొగిలి తల, నుదురు, గడ్డం కింది భాగంలో తీవ్రంగా కొట్టడంతో అతడు తీవ్ర రక్తస్రావానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆదివారం ఉదయం స్థానికులు రోడ్డుపై రక్తపు మడుగులో మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.

మృతుడి భార్య పైతరి శారద తన ఫిర్యాదులో, మడిపల్లి గ్రామానికి చెందిన **గంగారపు మహేష్ (తండ్రి: ఐలయ్య)**పై అనుమానం వ్యక్తం చేసినట్లు పోలీసులు తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా హత్య కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.

ఘటనాస్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఆధారాలను సేకరించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సాంకేతిక ఆధారాలు, పోస్టుమార్టం నివేదిక, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నిందితులను గుర్తించి త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**భీమదేవరపల్లి, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

మాజీ ఎమ్మెల్యే శ్రీ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో పాటు ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కేతిరి లక్ష్మారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఉసకోయిల ప్రకాష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ కుమార్ యాదవ్, చిటుకూరి అనిల్ కుమార్, నారగోని నరేందర్, మాడుగుల చింటూ, చిటుకూరి నితిన్, గిరిమల్ల మొగిలి, మాడుగుల గోపి, కొడకండ్ల ప్రవీణ్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం నాయకులు మాజీ ఎమ్మెల్యేకు మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## భారతరత్న పి.వి. నరసింహారావు 105వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**భీమదేవరపల్లి, జూన్ 28(తెలంగాణ ముచ్చట్లు):**

భారతదేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ పి.వి. నరసింహారావు గారి 105వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పి.వి. నరసింహారావు దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. భారత ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన మహానేతగా, తెలుగు జాతి గర్వకారణంగా ఆయన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐ పులి రమేష్, ఎస్ఐ దివ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి. రాజిరెడ్డి, ఎల్కతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ బొక్కల శ్రావంతి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య, జిల్లా కార్యదర్శి ఆదరి రవీందర్ యాదవ్, వంగర గ్రామ సర్పంచ్ గజ్జల సృజన రమేష్, ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, చిట్కూరి అనిల్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ మండల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పి.వి. నరసింహారావు ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పిలుపునిచ్చారు.



## రాష్ట్ర అభివృద్ధిలో చిన్నారెడ్డి సేవలు మరింత విస్తరించాలి

■ **మోజర్ల మాజీ సర్పంచ్ గట్టు మన్నెం**

**పెద్దమందడి,జూన్28(తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి మండలం మోజర్ల గ్రామ మాజీ సర్పంచ్ గట్టు మన్నెం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గట్టు మన్నెం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుగా జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర అభివృద్ధికి మరింత విశిష్టమైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఆయన కీలక పాత్ర పోషిస్తూ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. చిన్నారెడ్డికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని జిల్లెల చిన్నారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## చిన్నారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

**వనపర్తి,జూన్28 (తెలంగాణ ముచ్చట్లు):**



వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మాజీ మంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.వనపర్తిలోని ఆయన స్వగృహంలో కేక్ కట్ చేసి జన్మదినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటూ, చిన్నారెడ్డి ప్రజాసేవను కొనియాడారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, డాక్టర్ చిన్నారెడ్డి విద్యార్థి దశ నుంచే ఉన్నత విద్యను అభ్యసించి ప్రజాసేవకు అంకితమయ్యారని తెలిపారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా సమర్థవంతంగా సేవలందించడంతో పాటు వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని, ప్రస్తుతం ఏఐసీసీ కార్యదర్శిగా, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల ఇన్‌చార్జిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న చిన్నారెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి మండల సింగిల్ విండో అధ్యక్షుడు సహదేవుడు, గోపాల్‌పేట మండల అధ్యక్షుడు నరహరి, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు మన్యం యాదవ్, ద్వారపోగు విజయబాబు, సిరివాటి సురేష్, నందిమల్ల రామ్, యుగంధర్ రెడ్డి, రామ్‌జీ నాయక్, సత్యం, కర్ణాకర్ రెడ్డి, బాల్‌రాజు, శ్రీను, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## భీమదేవరపల్లిలో పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం

**భీమదేవరపల్లి, జూన్ 28(తెలంగాణ ముచ్చట్లు):** భీమదేవరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం మరియు సబ్ సెంటర్‌లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఐదు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య, వార్డు సభ్యులు పోలు అశోక్, సాగంటి వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు లక్ష్మీ, రూప, ఆశా వర్కర్లు స్వరూప, శ్యామలతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక






# అన్నా–చెల్లి గురి.. రాష్ట్ర స్థాయిలో మెరుపు

- షూటింగ్‌లో సత్తా చాటిన అన్నాచెల్లెళ్లు.
- స్వర్ణ పతకం సాధించిన ఐమన్ ముస్కాన్.
- జాతీయ స్థాయి పోటీలకు రేయాన్, ఐమన్ అర్హత.

**అశ్వారావుపేట, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరోసారి షూటింగ్ క్రీడలో తన ప్రతిభను చాటుకుంది. అన్నపురెడ్డిపల్లి మండలం గుంపెన కొత్తూరు గ్రామానికి చెందిన అన్నాచెల్లెళ్లు మాస్టర్ రేయాన్ పఠాన్, మాస్టర్స్ ఐమన్ ముస్కాన్ పఠాన్ హైదరాబాద్‌లో జూన్ 20 నుంచి 28 వరకు నిర్వహించిన 12వ తెలంగాణ రాష్ట్ర షూటింగ్ ఛాంపియన్‌షిప్ (రైఫిల్/పిస్టల్) పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. కొత్తగూడెం రైఫిల్ అసోసియేషన్ షూటింగ్ రేంజ్‌లో శిక్షణ పొందుతున్న ఐమన్ ముస్కాన్ పఠాన్ 50 మీటర్ల ఓపెన్ సైట్ రైఫిల్ ప్రోన్ జూనియర్ ఉమెన్ విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. అలాగే .177 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ యూత్ ఉమెన్ విభాగంలో ఎంక్యూఎస్ సాధించి సౌత్ జోన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్, ఆల్ ఇండియా జి.వి. మావళంకర్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించింది. ప్రస్తుతం



ఆమె దమ్మర్‌చెర్లలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతోంది. అదే విధంగా ఆమె అన్నయ్య రేయాన్ పఠాన్ 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ జూనియర్ మెన్ విభాగంలో ఎంక్యూఎస్ సాధించి సౌత్ జోన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్, ఆల్ ఇండియా జి.వి. మావళంకర్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించాడు. ప్రస్తుతం ఆయన మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ (ఏఐఎంఎల్) రెండో సంవత్సరం చదువుతున్నారు. ఇద్దరు అన్నాచెల్లెళ్లు తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ తరఫున రాబోయే సౌత్ జోన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్, ఆల్ ఇండియా జి.వి. మావళంకర్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా ఐమన్ ముస్కాన్ మాట్లాడుతూ, సరైన షూటింగ్ సదుపాయాలు లేకపోయినా తన తండ్రి, కోచ్ అబ్దుల్ నబీ మార్గదర్శకత్వంలో (షూటింగ్ కంప్యూటర్ అసిస్టెడ్ ట్రైనింగ్ టెక్నిక్) అనే కంప్యూటర్ ఆధారిత ఆధునిక షూటింగ్ శిక్షణ వ్యవస్థ సహాయంతో క్రమశిక్షణగా సాధన చేసి ఈ విజయాలు సాధించానని తెలిపారు. తన విజయానికి సహకరించిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, డీఎస్పీ ఆదినారాయణ, సీఐ శ్రీదేవి, ఎస్ఐ విజయ్ సింహారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 50 మీటర్లు, 300 మీటర్ల ఆధునిక షూటింగ్ రేంజ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సదుపాయాలు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రాంతాలకు చెందిన మరెందరో యువ షూటర్లు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రాణించి జిల్లా, రాష్ట్రాలకు మరిన్ని పతకాలు సాధించే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పిల్లల విజయంపై తండ్రి రహీమ్ పఠాన్ హర్షం వ్యక్తం చేస్తూ, షూటింగ్‌ను కెరీర్‌గా ఎంచుకున్న తమ పిల్లలు రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రం, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ విజయాలకు సహకరించిన తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షుడు అమిత్ సంఘీ, జాయింట్ సెక్రటరీ జె. కిరణ్, ఆంధ్రప్రదేశ్ రైఫిల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ రాజ్‌కుమార్, కొత్తగూడెం రైఫిల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, కోచ్ అబ్దుల్ నబీ, టీఆర్ఏ బోర్డు సభ్యులు అడ్వకేట్ శ్రవణ్, వంశీ, ఎ. కిరణ్, అలాగే షూటింగ్ కోచ్ సందీప్‌కు పఠాన్ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి ప్రోత్సాహం, మార్గదర్శకత్వమే ఈ విజయాలకు బలమైన పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పతకం సాధించి, జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన ఈ అన్నాచెల్లెళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మరోసారి క్రీడా రంగంలో గుర్తింపు తీసుకురావడంతో పాటు యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిరండి!

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి తుమ్మల పిలుపు.

**సత్తుపల్లి, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**



రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నెల 30న ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాధపురం వద్ద నిర్వహించనున్న 'రైతు ఆశీర్వాద సభ' రాష్ట్ర చరిత్రలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమంగా నిలవనుందని తెలిపారు. వ్యవసాయాభివృద్ధి, రైతు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను రైతులకు చేరువ చేయడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ సభ వేదికగా నిలుస్తుందన్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని అన్ని మండలాల రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.



# పీవీ నరసింహారావు ఆశయాలే దేశ అభివృద్ధికి మార్గదర్శకం

- హుజూరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘన జయంతి వేడుకలు

**హుజూరాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు ):**

భారత మాజీ ప్రధానమంత్రి, ఆర్థిక సంస్కరణల రూపశిల్పి, బహుభాషా కోవిదుడు, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానేత పాములపర్తి వెంకట నరసింహారావు జయంతి సందర్భంగా హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ సందర్భంగా పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు, ఆయన దేశానికి అందించిన అపూర్వ సేవలను స్మరించుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంక్షోభం నుంచి గట్టెక్కించి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దూరదృష్టి గల నాయకుడిగా పీవీ నరసింహారావు చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి, పరిపాలనా సంస్కరణలు, విదేశాంగ విధానంలో ఆయన చూపిన నాయకత్వం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై జన్మించిన పీవీ నరసింహారావు దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహనీయుడని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్, సేవాదళ్ నాయకులు, గౌరవ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కార్యక్రమం సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు పీవీ నరసింహారావు ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని, ఆయన చూపిన అభివృద్ధి, ప్రజాస్వామ్య విలువల మార్గంలో నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. కాంగ్రెస్ జెండాలతో, పీవీ చిత్రపటాలతో నిర్వహించిన ఈ జయంతి వేడుకలు హుజూరాబాద్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు

- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్ , జూన్ 28(తెలంగాణ ముచ్చట్లు ):**

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం భక్తిశ్రద్ధల నడుమ బోనాల మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని బోనాలు సమర్పించగా, ఆలయ పరిసరాలు భక్తి గీతాలు, మంగళ వాయిద్యాలు, సంప్రదాయ కళారూపాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

ఈ వేడుకల్లో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు



నిర్వహించి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు వేద మంత్రాల నడుమ ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీక అని అన్నారు. గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.

నూతన ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు, గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఆలయం ఎంతో అందంగా నిర్మితమై భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా మారడం సంతోషకరమని తెలిపారు.

బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు మోసుకొచ్చి అమ్మవారికి సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, మహిళా భక్తులు, యువకులు, గ్రామ పెద్దలు మరియు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాంపూర్ గ్రామంలో జరిగిన ఈ బోనాల మహోత్సవం భక్తి, సంస్కృతి, సంప్రదాయాల సమ్మేళనంగా నిలిచింది.







# పోలియో రహిత హుజూరాబాద్‌కు సమష్టి కృషి

- చైర్‌పర్సన్‌తో పాటు వార్డు కౌన్సిలర్ల ఆధ్వర్యంలో పల్స్ పోలియో ప్రారంభం

**హుజూరాబాద్, జూన్ 28(తెలంగాణ ముచ్చట్లు ):**

పోలియో రహిత హుజూరాబాద్ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం హుజూరాబాద్ పట్టణంలో ఘనంగా ప్రారంభమైంది. హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు చిన్నారులకు పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదే సమయంలో పట్టణంలోని 13వ వార్డులో కౌన్సిలర్ పుణ్యబాబు, 5వ వార్డులో కౌన్సిలర్ సొల్లు సునీత చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, పోలియో అనేది జీవితాంతం అంగవైకల్యానికి దారితీసే ప్రమాదకరమైన వ్యాధి అయినప్పటికీ కేవలం రెండు పోలియో చుక్కలతో పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ప్రతి విడతలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. "రెండు చుక్కలు - ప్రతి బిడ్డకు, ప్రతి సారి" అనే సందేశాన్ని ప్రతి ఇంటికీ చేరవేయాలని, పోలియో నిర్మూలనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

13వ వార్డు కౌన్సిలర్ పుణ్యబాబు, 5వ వార్డు కౌన్సిలర్ సొల్లు సునీత మాట్లాడుతూ, ప్రతి చిన్నారి ఆరోగ్యమే సమాజ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్నారు. తమ వార్డుల పరిధిలో ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రజలు ఆరోగ్య శాఖ సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

ప్రభుత్వం చేపడుతున్న ప్రజారోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని చైర్‌పర్సన్ కొనియాడారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ జరీనా, సీహెచ్‌వో సదానందం, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, హెల్త్ అసిస్టెంట్ సత్యం, కౌన్సిలర్లు భారతి బాలాజీ, బోరాగాల మొగిలి, పుణ్యబాబు, సొల్లు సునీత, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం లక్ష్యంగా.. వేలేరు మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం

**వేలేరు, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**

వేలేరు మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో నివారణ చుక్కలను అధికారులు, ప్రజాప్రతినిధులు తమ చేతుల మీదుగా వేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి అందరూ సహకరించాలని, ఐదేళ్లలోపు ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు మిస్ కాకుండా చూడాలని వైద్యాధికారులు తెలిపారు. మండలంలోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు మరియు ప్రత్యేక బూత్‌లలో పోలియో చుక్కలు వేయించే ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.



## తెలంగాణలో కమలం వికసింపజేద్దాం: కిషన్ రెడ్డి

- బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం
- ఎస్ఐఆర్‌లో కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రజలను మోసం చేశాయని విమర్శ

**హైదరాబాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**
తెలంగాణలో ప్రతి బూత్‌ను బలోపేతం చేసి రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయానికి కృషి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించిన బీజేపీ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణతో భారతీయ జనతా పార్టీకి విడదీయరాని అనుబంధం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దివంగత సుష్మా స్వరాజ్ చేసిన కృషిని గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రజలతో బీజేపీకి ఉన్న బంధం మరింత బలపడుతుందని అన్నారు. పార్టీని గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని పారదర్శకత, ఖచ్చితత్వం, సమగ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కిషన్ రెడ్డి కోరారు. ప్రతి అర్హుడైన ఓటరికి ఓటు హక్కు అందేలా కృషి చేయాలని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో 42 రైల్వే స్టేషన్ల ఆధునికీకరణతో పాటు పలు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు అమలవుతున్నాయని తెలిపారు. తెలంగాణలో కూడా ద్వంద్వ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీశాయని, కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి నెట్టాయని ఆరోపించారు. ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీలు డి.కె. అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్, గోడం నగేశ్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భార్యను నరికి చంపిన భర్త

- అక్రమ సంబంధం అనుమానంతో దారుణం
- మద్యం మత్తులో ఇంట్లోనే హత్య
- నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు

**బెళగావి (కర్ణాటక), జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):** కర్ణాటకలోని బెళగావి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అక్రమ సంబంధం ఉందని అనుమానించిన ఓ వ్యక్తి మద్యం మత్తులో ఆమెను పదునైన ఆయుధంతో నరికి హత్య చేశాడు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శోభ (35)కు పర్గుండ సరవాద్‌తో సుమారు 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. శోభ కటగేరిలోని ఓజికర్ మఠం పాఠశాలలో వంట మనిషిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించడంలో భాగస్వామిగా ఉన్నారు. కుటుంబ జీవితం సాధారణంగానే సాగుతున్నప్పటికీ, కొంతకాలంగా దంపతుల మధ్య విభేదాలు నెలకొన్నట్లు తెలుస్తోంది.

భార్యకు మరో వ్యక్తితో సంబంధం ఉందనే అనుమానం భర్తలో పెరిగిందని పోలీసులు తెలిపారు. మద్యానికి బానిసైన అతడు ఈ అనుమానంతో తరచూ భార్యతో గొడవపడేవాడని ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఘటన జరిగిన రాత్రి కూడా మద్యం సేవించి ఇంటికి వచ్చిన అతడు, నిద్రలో ఉన్న భార్యపై పదునైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఉదయం ఘటన వెలుగులోకి రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

ప్రాథమిక దర్యాప్తులో భార్యపై ఉన్న అనుమానం, నిందితుడి మద్యపాన వ్యసనమే ఈ హత్యకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే హత్యకు దారితీసిన ఇతర పరిస్థితులపై కూడా అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. కుటుంబ కలహాలు, అనుమానాలు హింసకు దారితీయకుండా సమస్యలను చట్టబద్ధంగా, పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని పోలీసులు సూచించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# నేరేడలో ఘనంగా మొహర్రం వేడుకలు

**ఖమ్మం బ్యూరో, జూన్ 28(తెలంగాణ ముచ్చట్లు )**
వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో మొహర్రం వేడుకలు శనివారం తెల్లవారుజామున ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పటేల్ ఆలస్యం నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో 100 ఏళ్లకు పైగా సాంప్రదాయ పద్ధతులతో మొహర్రం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ప్రధానంగా మొహరం నెలవంక కనబడిన దగ్గర్నుంచి మొహర్రం 10వ రోజు వరకు మద్యం మాంసం ముట్టరు మా గ్రామ ప్రత్యేకత అని అన్నారు. మా గ్రామంలో అన్ని కుల మతాలు బేధాలు లేకుండా ఈ పండుగని ఘనంగా అందరూ కలిసి నిర్వహించుకుంటారు. శనివారం యౌమి ఆశుర అనగా మొహర్రం 10వ



రోజు చివరి రోజు హజరత్ ఇమామే హసన్ హుస్సేన్ బలిదానాలకి గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆకారాలు పిర్ల రూపంలో తయారుచేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో బెల్లంతో చేసిన పానకాన్ని తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ గ్రామంలో ప్రత్యేకంగా అన్ని కులాల వాళ్ళు కలిసిమెలిసి ఈ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆలస్యం నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు పటేల్, మంకెన రమేష్, గ్రామ సర్పంచ్ దూసరి నేతాజీ, ఆలస్యం పెద్ద నరసింహారావు, కిలారు భూషయ్య, ఆలస్యం మధు ఆలస్యం ప్రసాద, వంకాయలపాటి సాయి కృష్ణ, వంకాయలపాటి మాధవరావు, వడ్డేపూడి కృష్ణ వడ్డెపూడి ముత్తయ్య, ముజావర్లు, పులిపాటి ఉపేందర్, పులిపాటి బాబు, అఫ్జల్,సొందు సాహెబ్, జానీ మియా రాంపురం, పంగిడి బుజ్జా, సైదా జగ్గయ్యపేట, కోట బుచ్చులు, పగిలపల్లి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# భైంసాలో రూ.30.32 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

- 440 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రారంభం
- తాగునీటి ఆధునికీకరణ పనులకు భూమిపూజ
- అభివృద్ధికి నిధుల కొరత లేదన్న మంత్రి జూపల్లి

**నిర్మల్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**
నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో రూ.30.32 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేసి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మించిన 440 డబుల్ బెడ్‌రూమ్ గృహాలను ప్రారంభించి లబ్ధిదారులకు ఇంటి తాళాలు, గృహ పట్టాలను అందజేశారు.

అనంతరం అమృత్ పథకం కింద రూ.28.18 కోట్ల వ్యయంతో చేపట్టనున్న తాగునీటి సరఫరా వ్యవస్థ ఆధునికీకరణ,



కొత్త పైప్‌లైన్ల నిర్మాణం తదితర పనులకు భూమిపూజ నిర్వహించారు. అలాగే రూ.2.14 కోట్లతో చేపట్టనున్న మహదేవ్‌పూర్ చెరువు పునరుద్ధరణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ పనులు పూర్తయిన తర్వాత భైంసా పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. చెరువు పునరుద్ధరణతో భూగర్భ జలాల మట్టాలు పెరిగి ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతాయని పేర్కొన్నారు.

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, భైంసా అభివృద్ధికి నిధుల కొరత లేదని తెలిపారు. పాల్సికర్ రంగారావు ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. అవినీతికి తావు లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.

# అమరవీరుడు యాదిరెడ్డి కుటుంబానికి కేటీఆర్ పరామర్శ

- తెలంగాణ ఉద్యమ త్యాగాలను స్మరించిన బీఆర్ఎస్ నేతలు
- ఆరోగ్య బాధ్యతను పార్టీ తీసుకుంటుందని హామీ
- అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా

**రంగారెడ్డి, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**
రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామంలో తెలంగాణ ఉద్యమ అమరవీరుడు యాదిరెడ్డి కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌తో పాటు పార్టీ సీనియర్ నాయకులు యాదిరెడ్డి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా యాదిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో యాదిరెడ్డి చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేంద్ర ప్రభుత్వం దృష్టిని ఆకర్షించాలనే



సంకల్పంతో పార్లమెంట్ సమీపంలో ఆత్మబలిదానం చేసుకున్న యాదిరెడ్డి త్యాగం ఉద్యమానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందన్నారు. తెలంగాణ ఉన్నంతకాలం అమరవీరుల త్యాగాలను ఎవరూ మరచిపోలేరని పేర్కొన్నారు. యాదిరెడ్డి మరణానంతరం అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. యాదిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, 500 గజాల స్థలం, రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం తన వంతు బాధ్యత నిర్వర్తించిందని, వారి త్యాగానికి ఎంత చేసినా తక్కువేనని అన్నారు.

పరామర్శ సందర్భంగా యాదిరెడ్డి తల్లి, సోదరుడు తమ ఆరోగ్య సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని కేటీఆర్ తెలిపారు. వారి ఆరోగ్య బాధ్యతను పార్టీ పరంగా తామే తీసుకుంటామని, అవసరమైన వైద్య సహాయాన్ని అందించి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తన ఫోన్ నంబర్‌ను కుటుంబ సభ్యులకు అందజేసి, ఎలాంటి అవసరం వచ్చినా వెంటనే సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వందలాది మంది అమరవీరుల కుటుంబాలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. సమాజపరంగా, పార్టీ పరంగా ఆ కుటుంబాలకు తాము రుణపడి ఉంటామని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. అమరవీరుల ఆశయాలను కాపాడుకోవడం ప్రతి తెలంగాణ వాసి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యాదిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన నేతలు, అమరవీరుల త్యాగాలను భావితరాలకు చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను సజీవంగా ఉంచుతూ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని మరోసారి భరోసా ఇచ్చారు.

# సౌదీలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం

- అరామ్కో హెలికాప్టర్ కుప్పకూలి 14 మంది మృతి
- రస్ తనూరా సమీపంలో విషాద ఘటన
- ప్రమాదంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశాలు

**రియాద్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):** సౌదీ అరేబియాలో ఘోర హెలికాప్టర్ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రభుత్వ రంగ చమురు దిగ్గజ సంస్థ సౌదీ అరామ్కోకు చెందిన హెలికాప్టర్ ఆదివారం ఉదయం కుప్పకూలడంతో అందులో ప్రయాణిస్తున్న 14 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా సౌదీ జాతీయులేనని ప్రభుత్వ వార్తా సంస్థ వెల్లడించింది. ఈ ఘటన దేశవ్యాప్తంగా విషాదాన్ని నింపింది. సౌదీ తూర్పు తీరంలోని రస్ తనూరా ప్రాంతంలో ఆదివారం ఉదయం సుమారు 6 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఘటనపై ఇంధన మంత్రిత్వ శాఖ అధికారికంగా సమాచారం అందించినట్లు సౌదీ ప్రెస్ ఏజెన్సీ పేర్కొంది. ప్రమాదం



జరిగిన వెంటనే సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి.

ప్రమాదానికి గల కారణాలు ఇప్పటివరకు వెల్లడికాలేదు. హెలికాప్టర్ సాంకేతిక లోపం వల్ల కూలిందా, లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. ఘటనపై సౌదీ ప్రభుత్వం ఉన్నత స్థాయి విచారణకు ఆదేశాలు జారీ చేసింది. పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం ప్రమాదానికి గల అసలు కారణాలను వెల్లడించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై సౌదీ అరామ్కో సంస్థ అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. మృతుల కుటుంబాలకు ఇంధన మంత్రిత్వ శాఖ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొంది. మృతుల గుర్తింపు, ఇతర వివరాలను సంబంధిత కుటుంబాలకు తెలియజేస్తున్నట్లు సమాచారం.

రస్ తనూరా ప్రాంతం సౌదీ అరేబియా ఇంధన రంగానికి అత్యంత కీలకమైన కేంద్రంగా గుర్తింపు పొందింది. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు ఎగుమతి టెర్మినళ్లలో ఒకటి ఇక్కడ ఉండటంతో ఈ ప్రాంతానికి వ్యూహాత్మక ప్రాధాన్యం ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతల కారణంగా కొంతకాలం నిలిచిపోయిన కార్యకలాపాలు ఇటీవలే పునఃప్రారంభమైన నేపథ్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం గమనార్హంగా మారింది. ప్రమాదానికి సంబంధించిన సాంకేతిక, భద్రతా అంశాలను దర్యాప్తు అధికారులు సమగ్రంగా పరిశీలిస్తున్నారు. విచారణ పూర్తయిన తర్వాత ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోనున్న చర్యలపై పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# మోదీకి సెషెల్స్ అత్యున్నత గౌరవం



- 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారైజన్' పురస్కారం ప్రదానం
- పర్యావరణ పరిరక్షణలో సేవలకు గుర్తింపు
- అభివృద్ధి చెందుతున్న దేశాలకు అంకితం చేసిన ప్రధాని

**విక్టోరియా (సెషెల్స్), జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):** భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సెషెల్స్ అత్యున్నత అధ్యక్ష పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారైజన్'ను ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినీ ప్రదానం చేశారు. పర్యావరణ పరిరక్షణ, సముద్ర వనరుల సుస్థిర వినియోగం, వాతావరణ మార్పుల నియంత్రణ, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాల కోసం చేసిన కృషికి గుర్తింపుగా ఈ గౌరవాన్ని ప్రధానికి అందజేశారు. భారత-సెషెల్స్ దౌత్య సంబంధాలకు 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ పురస్కారం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ ఈ గౌరవాన్ని కేవలం తన వ్యక్తిగత విజయంగా కాకుండా, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ కోసం కృషి చేస్తున్న ప్రపంచంలోని అన్ని దేశాలకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ప్రకృతి సంరక్షణ, సముద్ర పర్యావరణ పరిరక్షణ ప్రతి దేశం ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు మెరుగైన ప్రపంచాన్ని అందించేందుకు అంతర్జాతీయ సహకారం అవసరమని అభిప్రాయపడ్డారు.

సముద్ర ఆర్థిక వ్యవస్థ (బ్లూ ఎకానమీ) అభివృద్ధి, చిన్న ద్వీప దేశాల అభివృద్ధి ఆకాంక్షలకు భారత్ ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందని ప్రధాని పేర్కొన్నారు. సముద్ర వనరులను సుస్థిరంగా వినియోగించుకోవడం ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించడంతో పాటు పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

భారత్-సెషెల్స్ మధ్య దౌత్య సంబంధాలు ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్న తరుణంలో ఈ గౌరవం ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహబంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని అన్నారు. సముద్ర భద్రత, బ్లూ ఎకానమీ, వాతావరణ చర్యలు, సుస్థిర అభివృద్ధి వంటి రంగాల్లో రెండు దేశాల సహకారం మరింత విస్తరించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సెషెల్స్ ప్రభుత్వం కూడా ప్రధాని మోదీ నాయకత్వాన్ని ప్రశంసించింది. అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాల కోసం అంతర్జాతీయ వేదికలపై భారత్ పోషిస్తున్న పాత్రను కొనియాడింది. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ, సముద్ర వనరుల సంరక్షణలో మోదీ తీసుకున్న కార్యక్రమాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొంది.

ఈ పురస్కారం భారత్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరో గౌరవంగా భావిస్తున్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ, బ్లూ ఎకానమీ, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భారత్ పోషిస్తున్న పాత్రకు ఇది గుర్తింపని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారత్-సెషెల్స్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో ఈ పర్యటన కీలక మైలురాయిగా నిలవనుంది.

# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా డిమాండ్‌తో సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష

- జంతర్‌మంతర్‌లో నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభం
- విద్యా వ్యవస్థలో పారదర్శకత కోరుతున్న పర్యావరణవేత్త
- నీట్ సహా పరీక్షల నిర్వహణపై కేంద్రాన్ని ప్రశ్నించిన వాంగ్‌చుక్

**న్యూఢిల్లీ, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ప్రముఖ పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ ఈ నెల 20 నుంచి క్రాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఇప్పటికే అక్కడ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. దీక్ష ప్రారంభించిన అనంతరం సోనమ్ వాంగ్‌చుక్ మాట్లాడుతూ తమ ఉద్యమం కేవలం నీట్ పరీక్షకు పరిమితం కాదని, దేశంలోని మొత్తం విద్యా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరీక్షల నిర్వహణలో లోపాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం వంటి అంశాలను కేంద్ర ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా పరిగణించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



సీజేపీ నేతలు తెలిపిన వివరాల ప్రకారం, నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన లోపాల కారణంగా దేశవ్యాప్తంగా 21 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోపించారు. వారి స్మారకార్థం దీక్షా స్థలంలో ప్రత్యేక స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శక విధానాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మరోవైపు, సోనమ్ వాంగ్‌చుక్ ఆమరణ దీక్ష ప్రారంభించిన తర్వాత జంతర్‌మంతర్ వద్ద ప్రభుత్వం, పోలీసులు కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని సీజేపీ ఆరోపించింది. తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు నిలిపివేశారని పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే విమర్శించారు. పలుమార్లు అధికారులను, పోలీసులను సంప్రదించినప్పటికీ స్పందన రాలేదని, వాంగ్‌చుక్ ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు.

# వర్షా కాల విహారానికి భండార్దారా బెస్ట్

- కొండలు, జలపాతాలతో ప్రకృతి అందాల నిలయం
- ట్రెక్కింగ్, క్యాంపింగ్‌కు అనువైన పర్యాటక కేంద్రం
- వీకెండ్ విహారయాత్రలకు పర్యాటకుల తొలి ఎంపిక

**డెస్క్, జూన్ 28 (తెలంగాణ ముచ్చట్లు):**



వర్షాకాలంలో ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకునే పర్యాటకులకు మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లాలో ఉన్న భండార్దారా హిల్ స్టేషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పచ్చని కొండలు, జలపాతాలు, ప్రవర సరస్సు, ఆహ్లాదకరమైన లోయలతో ఈ ప్రాంతం ప్రకృతి ప్రేమికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. వర్షాలు ప్రారంభమైన తర్వాత భండార్దారా ప్రాంతం మరింత సుందరంగా మారడంతో ప్రతి ఏడాది వేలాది మంది పర్యాటకులు ఇక్కడికి తరలి వస్తున్నారు. సహ్యాద్రి పర్వత శ్రేణుల మధ్య విరాజిల్లే భండార్దారా ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందింది. వర్షాకాలంలో కొండలపై దట్టమైన పచ్చదనం అలుముకోవడం, అనేక జలపాతాలు ఉప్పొంగి ప్రవహించడం ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రశాంత వాతావరణం, స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణం పర్యాటకులకు మరపురాని అనుభూతిని అందిస్తాయి.

ట్రెక్కింగ్, క్యాంపింగ్‌ను ఇష్టపడే వారికి భండార్దారా ఎంతో అనుకూలమైన ప్రదేశంగా గుర్తింపు పొందింది. కొండ ప్రాంతాల్లో సాహసయాత్రలు, సరస్సు ఒడ్డున క్యాంపింగ్, ప్రకృతి మధ్య విశ్రాంతి తీసుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమ గమ్యస్థానంగా నిలుస్తోంది. ఫొటోగ్రఫీ ప్రియులు కూడా ఇక్కడి ప్రకృతి దృశ్యాలను కెమెరాల్లో బంధించేందుకు ఆసక్తి చూపుతుంటారు. భండార్దారాలోని ప్రవర సరస్సు, విల్సన్ డ్యామ్, రంధా జలపాతం వంటి ప్రాంతాలు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. వర్షాకాలంలో ఈ ప్రాంతాల అందాలు మరింత రెట్టింపవుతాయి. అందుకే ముంబై, పుణే వంటి నగరాల నుంచి వీకెండ్ విహారయాత్రలకు పెద్ద సంఖ్యలో సందర్శకులు ఇక్కడికి వస్తుంటారు.

పర్యాటక శాఖ కూడా భండార్దారాను ప్రముఖ ప్రకృతి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తోంది. స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు హోటళ్లు, హోమ్‌స్టేలు, అడ్వెంచర్ టూరిజం సేవలు కూడా అభివృద్ధి చెందుతున్నాయి. వర్షాకాలంలో పర్యాటకుల రద్దీ అధికంగా ఉండటంతో ముందస్తు ప్రణాళికతో వెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రకృతి సోయగాలు, ప్రశాంత వాతావరణం, సాహస క్రీడలు, పచ్చని లోయలతో భండార్దారా మహారాష్ట్రలోని అత్యంత అందమైన హిల్ స్టేషన్లలో ఒకటిగా నిలిచింది. వర్షాకాలంలో ప్రకృతి ఒడిలో సేదతీరాలనుకునే వారికి ఇది చక్కని వీకెండ్ గెట్‌అవేగా మారింది.



# శివరాజ్‌కుమార్‌తో నటించాలంటే భయమేసింది: నభా నటేష్

**హైదరాబాద్, జూన్ 28, తెలంగాణ ముచ్చట్లు:**

నటి నభా నటేష్ తన సినీ ప్రయాణం, సహనటులతో కలిసి పనిచేసిన అనుభవాల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ప్రస్తుతం 'నాగబంధం' సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు విశేషాలు పంచుకున్నారు.

కన్నడ సినీ పరిశ్రమలో తన కెరీర్ ప్రారంభమైందని గుర్తుచేసుకున్న నభా నటేష్, తొలి చిత్రంలోనే నటుడు శివరాజ్‌కుమార్‌తో నటించే అవకాశం రావడం ఆనందంగా అనిపించినప్పటికీ, ఆయన స్టార్ ఇమేజ్‌ను చూసి మొదట చాలా భయపడ్డానని తెలిపారు.

ఆ సినిమాలో గుర్రంపై స్వారీ చేయడం, బీడీ తాగడం వంటి మాస్ లక్షణాలు ఉన్న పాత్రను పోషించానని, ఆ తరహా పాత్రను మళ్లీ చేయలేదని చెప్పారు. శివరాజ్‌కుమార్ సినిమాలు చూస్తూ పెరిగిన తనకు, ఆయనతో ఒకే తెరపై నటించడం మొదట్లో ఎంతో టెన్షన్ కలిగించిందని పేర్కొన్నారు.

ప్రస్తుతం 'నాగబంధం'తో పాటు 'స్వయంభు' చిత్రాల్లో నటిస్తున్న నభా నటేష్, ఈ రెండు చిత్రాలు తన కెరీర్‌లో భిన్నమైన అనుభవాలను అందించాయని తెలిపారు. ముఖ్యంగా 'స్వయంభు'లో తన పాత్ర శక్తివంతంగా ఉంటుందని, ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం వ్యక్తం చేశారు.

# వివాహంపై త్రిష ఆసక్తికర వ్యాఖ్యలు మళ్లీ వైరల్

**హైదరాబాద్, జూన్ 28.తెలంగాణ ముచ్చట్లు:**

నటి త్రిష కృష్ణన్ వివాహం, విడాకులపై గతంలో చేసిన వ్యాఖ్యలు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఆమె వివాహంపై పుకార్లు చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో పాత ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలను అభిమానులు మళ్లీ పంచుకుంటున్నారు.

వివాహ బంధం తన దృష్టిలో ఎంతో పవిత్రమైనదని త్రిష అప్పట్లో పేర్కొన్నారు. జీవితంలో ఒక్కసారి మాత్రమే పెళ్లి చేసుకోవాలని, ఆ బంధం జీవితాంతం కొనసాగాలని తన నమ్మకమని చెప్పారు. కేవలం వయసు పెరుగుతోందనే కారణంతో లేదా సమాజం ఒత్తిడి వల్ల వివాహం చేసుకోవడం తనకు ఇష్టం లేదని స్పష్టం చేశారు.

తన మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితేనే వివాహం చేసుకుంటానని, అలాంటి వ్యక్తి దొరకకపోతే ఒంటరిగా జీవించడానికైనా సిద్ధమే కానీ, తర్వాత విడాకుల వరకు వెళ్లే నిర్ణయం తీసుకోనని తెలిపారు.

గతంలో ఓ పారిశ్రామికవేత్తతో త్రిష నిశ్చితార్థం జరిగినప్పటికీ, వ్యక్తిగత కారణాలతో అది రద్దైంది. అనంతరం ఆమె పూర్తిగా సినీ కెరీర్‌పైనే దృష్టి సారించారు.

ప్రస్తుతం ఆమె చేతిలో పలు భారీ చిత్రాలు ఉన్నాయి. ఇదే సమయంలో త్రిష త్వరలో వివాహం చేసుకోబోతున్నారంటూ వస్తున్న ప్రచారం కారణంగా ఆమె పాత వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే ఈ పుకార్లపై త్రిష నుంచి ఎలాంటి అధికారిక స్పందన వెలువడలేదు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in